విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
13-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 101

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# రేపు హైదరాబాదులో మెస్సీ ...

నేడు మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్

ఉప్పల్ స్టేడియం వద్ద భారీ బందోబస్తు

పాస్‌లు ఉన్నవారే రావాలన్న కమిషనర్




# దేశంలో రెండుదశల్లో జన కుల గణన

## రూ.11,718 కోట్లను కేటాయించిన కేంద్రం


## డిజిటల్ జనగణను చేపట్టాలని నిర్ణయం

- పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా ఉపాధిహామీ పేరు
- బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
- పీఎం కిసాన్ సమ్మాన్ యోజన..రూ.6,వేల నుంచి రూ.10వేలకు పెంపు
- పిఎం ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాల నిర్మాణం
- నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి రూ.35,000 కోట్లతో జాతీయ మిషన్
- ఉభయ తెలుగు రాష్ట్రాలకు నాలుగేసి కేంద్రీయ విద్యాలయాలు
- రాష్ట్రాల మూలధనం పెంపునకు రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీక
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు..వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :**చారిత్రాత్మక జనగణన నిర్వహణ కోసం కేంద్ర మంత్రివర్గం ఏకంగా రూ.11,718 కోట్లకు సంబంధించిన బ్జడెట్‌ను ఆమోదించింది. అలాగే మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకం పేరును కూడా మార్చింది. పూజ్య బాపు గ్రామీణ్ రోజ్‌గార్ యోజనగా పేరు మారుస్తూ శుక్రవారం కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే పనిదినాల సంఖ్యను 100 నుంచి 125కి పెంచింది. ఒక రోజుకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి సవరించింది.

- మిగతా 2వ పేజీలో



## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

### ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్క్‌ల ధ్వంసంపై విచారణ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :**ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు.

మిగతా 2లో



## విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

నిరంతరాయంగా పరిమితి విధించడం సాధ్యం కాదు

లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు

## ఎప్పటికైనా నేనూ ముఖ్యమంత్రిని అవుతా

### తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

- బిఆర్ఎస్ అక్రమాలపై విచారణ చేయిస్తా
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క రూపాయి సంపాదించలేదు
- పార్టీ నుంచి బయటకు పంపినా వారి కళ్లు చల్లారలేదా
- తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్న హరీష్ రావు
- ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు నోటీసులు
- వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని కవిత డిమాండ్



**హైదరాబాద్, ప్రభాత సూర్య :**తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు.

2లో

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

### ఉత్తరాది నుంచి శీతలగాల తాకిడి

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది.

ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ



## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

44శాతం సీట్లను కూడా గెల్చుకోలేని అధికార పార్టీ

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి నాంది

పంచాయితీ ఫలితాలపై ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత స్పష్టమయ్యి ందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. ఈ మేరకు తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై

2లో



## అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

లోయలో పడ్డ బస్సు.. పదిమంది దుర్మరణం

చింతూరు ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

**అల్లూరిజిల్లా,(క్రైమ్ మిర్రర్):** అల్లూరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శు క్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది.



## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులకు అవకాశం

జర్మనీ ప్రతినిధి బృందంతో డిప్యూటి

# తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

ఉత్తరాది నుంచి వీస్తున్న శీతలగాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. రెండ్రోజుల పాటు శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం వివరించింది. పొగ మంచు పెరిగే



అవకాశం ఉందని తెలిపింది. శీతల గాలులతోపాటు పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ కేంద్రం సూచించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉంది. దాంతో ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం.. ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో శీతల గాలులు వీచే సూచనలున్నాయి. ఈ జిల్లాలకు సైతం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 14వ తేదీ.. ఆదివారం.. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్‌లో చూస్తే రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఉపరితల గాలులు ఉత్తర ఈశాన్య దిశలో వీచే అవకాశం ఉందని పేర్కొంది.



## ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవం, వ్యవసాయాధారిత రంగాలు

**హైదరాబాద్,పభాత సూర్య :** ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణలో భారీ పెట్టుబడుల అవకాశాలు ఉన్నాయని, జర్మన్ కంపెనీలు రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్ దృష్టితో నిర్మాణంలో ఉన్న భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునర్జీవనం, వ్యవసాయ ఆధారిత రంగాల అభివృద్ధి వంటి ప్రాజెక్టుల్లో కూడా జర్మన్ సంస్థలకు కీలక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం, జర్మనీ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా శుక్రవారం ప్రజాభవన్‌లో కీలక సమావేశం జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కలిసి జర్మనీ పార్లమెంట్ ప్రతినిధి బృందంతో విస్తృతంగా చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య ఐటీ, డిఫెన్స్, ఫార్మా, మెటలర్జీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కీలక రంగాల్లో సంయుక్త భాగస్వామ్యానికి మార్గాలు అన్వేషించడంపై ఈ సమావేశం దృష్టి సారించింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జర్మనీతో తెలంగాణకు ఉన్న సుదీర్ఘ స్నేహ బంధాన్ని గుర్తుచేశారు. తెలంగాణ యువతను జర్మనీ పరిశ్రమలకు అనుసంధానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా జర్మన్ లాంగ్వేజ్ విభాగాన్ని ఏర్పాటు చేస్తే, జర్మనీలో ఉన్న ఉపాధి అవకాశాలు తెలంగాణ విద్యార్థులకు మరింత చేరువవుతాయని వివరించారు. సైబర్ సెక్యూరిటీ రంగంలో తెలంగాణ ఇప్పటికే ముందు వరుసలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు జర్మన్ బృందానికి వివరించారు. హైదరాబాద్ సైబర్ ఎక్సలెన్స్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్లు, జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేస్తున్న సైబర్ సెక్యూరిటీ వింగ్స్, ఆర్థిక నేరాలను ఎదుర్కొనే ఆధునిక ఎఐ టూల్స్?జ్లీ÷ ఈ చర్యలు తెలంగాణను దేశంలోనే అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ హబ్‌గా నిలిపాయని పేర్కొన్నారు. ఈ రంగంలో జర్మనీ భాగస్వామ్యం రాష్ట్రాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో పాల్గొన్న జర్మన్ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్'ను ప్రత్యేకంగా ప్రశంసించారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి ప్రతి రంగంలో స్పష్టమైన లక్ష్యాలు, నిర్మాణాత్మక ప్రణాళికలు ఉండటం అభినందనీయమని అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, స్కిల్డ్ లేబర్ ఎక్స్ఛేంజ్, విద్య, పరిశ్రమల రంగాలలో తెలంగాణతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. జర్మన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఇప్పటికే భారతదేశంలో జర్మనీ పెట్టుబడులు భారీ స్థాయిలో ఉన్నాయని, ముఖ్యంగా బోష్ వంటి మెగా కంపెనీలు తెలంగాణలో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో 60,000 మంది భారతీయ విద్యార్థులు చదువుతున్నారని, తెలంగాణ యువత ప్రతిభ అంతర్జాతీయంగా అత్యంత గుర్తింపు పొందుతోందని వ్యాఖ్యానించారు. ఎనిమిది మంది జర్మన్ పార్లమెంట్ సభ్యులతో పాటు సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

చిత్తూరు జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో పదిమంది వరకు మృతి చెందినట్లు సమాచారం. చింతూరు నుంచి మారేడుమిల్లి వెళుతున్న బస్సు ఘాట్‌రోడ్డు వద్ద అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఘటనాస్థలి వద్ద ప్రయాణికులు హాహాకారాలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. భద్రాచలంలో ఆలయ దర్శనం చేసుకొని అన్నవరానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు స్థానికుల సాయంతో మృతదేహాలను బస్సు నుంచి వెలికితీశారు. గాయపడిన వారిని వెంటనే చింతూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. 3 అంబులెన్సులు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ బస్సు ప్రమాదం కారణంగా ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అనేక వాహనాలు ఘాట్ రోడ్డులో నిలిచిపోయినట్టు సమాచారం. ప్రమాదానికి గురైన వారందరు చిత్తూరు జిల్లావాసులని అధికారులు వెల్లడించారు. ప్రయాణికుల్లో దాదాపు అందరు వృద్ధులు అని వివరించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో 30 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం తులసిపాకలు ఘాట్ రోడ్‌లో చోటుచేసుకున్న బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భద్రాచలం నుంచి అన్నవరం వెళుతున్న ప్రైవేటు బస్సు లోయలో పడిన ఘటనలో పలువురు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదం, క్షతగాత్రులకు అందుతున్న సాయంపై అధికారులతో మాట్లాడారు. బస్సులో మొత్తం 35 మంది ప్రయాణీకులు ఉన్నారని, పలువురు మృతి చెందగా గాయపడిన వారిని చింతూరు ఆసుపత్రికి తరలించామని అధికారులు ముఖ్యమంత్రి తెలియజేశారు.ద్రాచలం సమీపంలో తులసిపాక వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం పట్ల సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు దిగ్భాం÷–రతి వ్యక్తం చేశారు. మరణించినవారికి తీవ్ర సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పంచాయితీ ఫలితాలతో కాంగ్రెస్ పతనం

కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవు తుందన్నారు. రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఐదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు.

## దేశంలో రెండుదశల్లో జన కుల గణన

ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినేట్‌లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. జనగణలో కులగణను చేర్చడంతో పాటు రెండు దశల్లో నిర్వహించాలని నిర్ణయించారు. కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2027లో నిర్వహించనున్న జనాభా లెక్కల్ని రెండు దశల్లో నిర్వహిస్తామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాలను జాబితా చేసి, లెక్కిస్తామని చెప్పారు. 2027 ఫిబ్రవరి నుంచి జనాభా లెక్కల సేకరణపై దృష్టిపెడతామని చెప్పారు. ఇదే తొలి డిజిటల్ జనగణన అవుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ జనాభా లెక్కల్లోనే కులగణన చేస్తామని చెప్పారు. ఈ పక్రియ కోసం రూ.11,718 కోట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. రాబోయే జనగణన దేశ చరిత్రలోనే మొట్టమొదటి డిజిటల్ జనగణన కానుంది. ఈ జనగణన పక్రియకు సంబంధించి మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా నిర్ణయించడం జరిగింది. ఈ భారీ పక్రియను రెండు దశల్లో నిర్వహించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జనగణన మొదటి దశ ఏప్రిల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు కొనసాగుతుంది, రెండవ దశ ఫిబ్రవరి 2027లో పూర్తవుతుంది. ఇకపోతే పల్లెప్రాంత నిరుపేదలకు ఏడాదిలో వంద రోజులు ఉపాధి కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, గ్రామీణ ప్రాంతాల్లో సుస్థిర ఆస్తుల కల్పన, వనరుల ఉత్పాదకత, అభివృద్ధి లక్ష్యాలుగా కేంద్ర ప్రభుత్వం 'ఎన్ఆర్ఈజీఏ' పథకాన్ని 2006లో ప్రారంభించింది. తర్వాత దానిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా పేరు మార్చారు. ఇప్పుడు మరోసారి ఆ పేరు మార్పునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బీమారంగంలో వందశాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల బిల్లుకు కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం సాధారణ, జీవిత, ఆరోగ్య బీమాలో 74శాతం వరకు ఎఫ్‌డీఐకి అనుమతి ఉంది. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐలకు పూర్తిగా అనుమతి నిస్తే, దేశీయ పెట్టుబడులూ పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనావేస్తోంది. 100 శాతం ఎఫ్‌డీఐకి అనుమతిస్తే, విదేశీ సంస్థలు భారతీయ కంపెనీలపై ఆధారపడకుండా సొంతంగా పనిచేయడానికి ఆస్కారం ఏర్పడుతుందని, దీనివల్ల ఈ రంగానికి మేలు జరిగే అవకాశాలున్నాయని అభిప్రాయపడుతోంది. ఈ నేపథ్యంలోనే మంత్రివర్గ ఆమోదం లభించింది.కేబినెట్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాల గురించి మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ.. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుదలను కూడా ప్రస్తావించారు. దేశంలో దేశీయంగా ఉత్పత్తి పెరగడం వలన, ఆర్థికపరమైన నిర్ణయాల సానుకూల ఫలితంగా దేశానికి సుమారు రూ.60,000 కోట్ల విదేశీ కరెన్సీ ఆదా అవుతోందని మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం అందించనున్నారు. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు ఇవ్వనున్నారు. క్వాంటం టెక్నాలజీ పరిశోధన,అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయించనున్నారు. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం తెలిపింది. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు.

## రేపు హైదరాబాదులో మెస్సీ ...

**హైదరాబాద్,పభాత సూర్య :** ఉప్పల్ స్టేడియంలో శనివారం జరగబోయే అంతర్జాతీయ ఫుట్‌బాల్ ఈవెంట్ కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వెల్లడించారు. ఈవెంట్‌కు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. మెస్సీకి జి కేటగిరీ భద్రత కల్పిస్తున్నామని, ఆయన్ని గ్రీన్ ఛానల్ ద్వారా స్టేడియంకు తీసుకువస్తామని సీపీ తెలిపారు. అయితే, వాహనంలో ఉన్నప్పుడు కూడా మెస్సీని చూసే అవకాశం ప్రేక్షకులకు ఉండదని, కాబట్టి అనవసరంగా రోడ్డుపైకి వచ్చి చూసే ప్రయత్నం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. స్టేడియం సామర్థ్యం 39 వేలు అని, దానికి తగ్గట్టుగానే నిర్వాహకులు పాస్‌లు అమ్ముతున్నారని, అయితే స్టేడియం దగ్గర ఎలాంటి పాస్‌లు అమ్మబడవని, కేవలం ఆన్‌లైన్ లోనే పాస్‌లు అమ్మబడతాయని క్లారిటీ ఇచ్చారు. పాసులు ఉన్నవారు మాత్రమే రావాలని, లేనివారు స్టేడియం వద్దకు రావద్దని స్పష్టం చేశారు సీపీ. భద్రత కోసం స్టేడియం పరిసరాల్లో 450 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. అంతేకాకుండా, మోస్ట్ అడ్వాన్స్‌డ్ డ్రోన్‌లతో కూడా నిఘా పెడుతున్నట్లు చెప్పారు. రేపు సాయంత్రం 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుందని, సాయంత్రం 4 గంటల నుంచే ప్రేక్షకులను లోపలికి అనుమతిస్తామని సీపీ పేర్కొన్నారు. మెస్సీ కొద్దిసేపు మాత్రమే ఆడతారు కాబట్టి, ప్రేక్షకులు ముందస్తుగానే స్టేడియం చేరుకోవాలని సూచించారు. భద్రతా కారణాల దృష్ట్యా, ల్యాప్ టాప్‌లు, బ్యానర్లు, వాటర్ బాటిళ్లు, కెమెరాలు, సిగరెట్లు, గొడుగులు, లైటర్లు, బైనాకులర్లు, బ్యాటరీలు, షార్ప్ ఆ÷–జబెక్ట్స్, హెల్మెట్, బ్యాగ్ వంటి వస్తువులకు స్టేడియం లోపలికి అనుమతి లేదని, కేవలం మొబైల్ ఫోన్‌లను మాత్రమే అనుమతిస్తున్నట్లు సీపీ సుధీర్ బాబు తెలిపారు..

## విమాన టిక్కెట్ ధరలపై నియంత్రణ అసాధ్యం

**న్యూఢిల్లీ,పభాత సూర్య :** విమానయాన రంగంలో ఏడాది పొడవునా టికెట్ ఛార్జీలపై నియంత్రణ సాధ్యం కాదని కేంద్రం తెలిపింది. అలాగే ధరలపై పరిమితి విధించడం కూడా అసాధ్యం అని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల వినియోగదారులకు కూడా ప్రయోజనకరమని చెప్పారు. పండగల సీజన్‌లో మాత్రం టికెట్ ధరలు పెరగడం సహజమని పేర్కొన్నారు. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో విమాన టికెట్ ధరలను నియంత్రించాలంటూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుపై శుక్రవారం రామ్మోహన్ నాయుడు మాట్లాడారు.టికెట్ ధరల డీ-రెగ్యులేషన్ వల్ల పౌరవిమానయాన రంగం వృద్ధి చెందుతుందని చెప్పారు. అప్పుడే కొత్త ప్లేయర్లు ఈ రంగంలోకి ప్రవేశించడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలాగని కంపెనీలు ఇష్టమొచ్చినట్లుగా ధరలు పెంచుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టంచేశారు. అవసరమైన సమయాల్లో జోక్యం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు. కంపెనీలు తమకు దఖలు పడిన అధికారాన్ని దుర్వినియోగం చేసిన సందర్భాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న ఉదంతాలనూ ఈ సందర్భంగా ప్రస్తావించారు.కొవిడ్, కుంభమేళా, పహల్గాం ఉగ్రదాడి సమయాల్లో విమాన టికెట్ ధరలు అసాధారణంగా పెరిగినప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకుందన్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తన ప్రత్యేక అధికారాలను వినియోగించి టికెట్ ధరలను అదుపు చేసిందని తెలిపారు. ఇటీవల ఇండిగో సంక్షోభ సమయంలోనూ టికెట్ ధరలను నియంత్రించిన సంగతిని పార్లమెంట్‌కు తెలియజేశారు.

## సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

### ఫోన్ ట్యాపింగ్, హార్డ్ డిస్కుల ధ్వంసంపై విచారణ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసులోఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే (రవి) రఘు భారీ మెజారిటీతో విజయం ఖాయం

**కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రెటరీ మహమ్మద్ జానీ**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12,( ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా శుక్రవారం జనగాం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మాజీ సెక్రటరీ మహమ్మద్ జానీ హాజరై ఆయన మాట్లాడుతూ 17 న జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో డిఎస్పి పార్టీ మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే రవి భారీ మెజార్టీ తో విజయం సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లోడే రవిని గ్రామంలోని ఓటర్లందరూ ఓటు వేసి గెలిపించుకుంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో నిధులు మన జనగాం గ్రామానికి తీసుకొచ్చి అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.12 సంవత్సరాల క్రితం లోడే రవి సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోయిన తర్వాత మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ, ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు కావాల్సిన నిధులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించి దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులు మన గ్రామానికి తీసుకొచ్చిన ఘనత లోడే రఘుది అని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మన గ్రామానికి సిసి రోడ్లు, ఎస్సీ మాదిగ కమ్యూనిటీ,హాల్ ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్, ముదిరాజ్ సంక్షేమ సంఘం భవన్, పల్లె దవఖాన, జనగాం గ్రామంలో దాదాపు 35 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లులు ,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఎల్ఓసిలు ఇప్పించి వారి హృదయాలలో నిలిచిన లోడే రవికి రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో తనకు కేటాయించిన సిరియల్ నెంబర్ 5 లేడీ పర్సు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మల్లయ్య,వెన్రెడ్డి జైపాల్ రెడ్డి,మంచాల రవీందర్,నర్ర భాస్కర్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి 20,000 విరాళం

**గార్లదిన్నె, డిసెంబర్ 12( ప్రభాత సూర్య):** గార్లదిన్నె మండలం కనంపల్లి గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి, శింగనమల మాజీ ఎమ్మెల్యే పద్మావతి రూ.20,000 విరాళాన్ని ప్రకటించారు.ఈ విరాళాన్ని విగ్రహ నిర్మాణ నిర్వాహకులకు వైఎస్ఆర్‌సీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రి స్వామి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.విరాళాన్ని అందించినందుకు ఆలూరు దంపతులకు కనంపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ గార్లదిన్నె మండలం నాయకుడు నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన తొలి విడత పంచాయితీ ఎన్నికలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12:** జిల్లాలో తొలి విడతగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. తొలి విడత పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, రెండవ విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఎన్నికల ప్రక్రియకు సహకరించిన అధికారులు,ఎన్నికల సిబ్బందికి, పోలీసులు, గ్రామ స్థాయి సిబ్బందికి, ఓటర్లు, మీడియా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## మారబోయిన సత్యనారాయణ వర్ధంతి ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి లోని మసీద్ బండ గ్రామం నాటి ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఆయుపట్టు గా గుర్తింపు పొందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కీర్తిశేషులు సత్యనారాయణ పరమపదించి నేటి 26 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారి వర్ధంతి రోజు తనయులు, కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. రాజకీయాల్లో వారి ఆశయ సాధనకు ద్వితీయ కుమారుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ క్రియాశీల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలు విదితమే. వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సోదరుడు శేరిలింగంపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎం. భిక్షపతి యాదవ్ తో పాటు వివిధ రంగాలలోని పలువురు ప్రముఖులు హాజరై నివాళులు ఘనంగా అర్పించారు. అనంతరం స్కూలు విద్యార్థులకు, జి హెచ్ ఎం సి కార్మికులకు , ప్రజలకీ ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మీడియా తో ప్రత్యేకంగా మాట్లాడుతూ సత్యనారాయణ సేవా సమితి పేరున తాను చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలను వివరించారు. సత్యనారాయణ భౌతికంగా మనకు దూరమైన ప్రజలలో సత్తన్నగా కుమారుడిగా ఆయన ఆశయ సాధనకు అంకిత భావం తో కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## గ్రామ సర్పంచ్ గా గుమ్మళ్ల విజయ ని గెలిపిద్దాం!

**ఊరికి సేవ చేసేవారికే అవకాశం ఇద్దాం!**

**బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్**



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా బడుగు బలహీన వర్గాల బిడ్డ అయిన గుమ్మళ్ల విజయ కి ఓటు వేసి , మన గ్రామ అభివృద్ధి కి బాట వేయాలని బిఆర్ఎస్వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ అన్నారు. గత 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వం లో ఎన్నో అభివృద్ధి పనులు మన గ్రామంలో చేయడం జరిగింది.గ్రామంలో ఉన్న ప్రతీ వార్డులో సి సి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, స్మశాన వాటిక నిర్మాణం, డంపింగ్ యార్డ్ ఏర్పాటు, రైతు బంధు , రైతు భీమా పల్లె ప్రకృతి వనం , నర్సరీలు, గ్రామ ,పంచాయతీ లో ట్రాక్టర్ ఏర్పాటు , గ్రామంలో ఎంతోమంది నిరుపేద ప్రజలకి సీఎం రిలీఫ్ ఫండ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే గొ,, కేసీఆర్ ప్రభుత్వం లో మ్యానిఫెస్టోలో చెప్పని పథకాలు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గ్రామ గ్రామానా అందించడం జరిగింది.ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల మద్యే ఉండే నాయకుడని సర్పంచ్ గా ఎన్నుకుంటే ప్రజలకు , గ్రామానికి అభివృద్ధి చెందుతుందని అన్నారు.భారత రాష్ట్ర సమితి అంటేనే ఉద్యమ పార్టీ , తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ,, కెసిఆర్ మాకు స్ఫూర్తి , ఆయన పోరాట స్ఫూర్తితో ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఒక్క పథకం ప్రజలకి అందించే దిశగా గుమ్మాళ్ల విజయ కృషి చేస్తారని బంగారు వెంకటేష్ కొనియడటం జరిగింది..

## నరేష్ మృతి చాలా బాధాకరం

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి**





**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు వీరమల్ల జంగయ్య కుమారుడు నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చాలా బాధాకరం. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొన్రెడ్డి నర్సింహా, మారగోని, శంకర్, రాపర్తి ప్రదీప్ తదితరులు పాలుగోన్నారు.



## ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ కు చెందిన మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి. ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , లీలా ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి , శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, తన్నీరు శ్రీరామ్, స్టీఫెన్, హనుమంతు, రాము, విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, కేశవ్, జోష్ బాబు లు మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సాంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించారు.

## చిన్నముప్పారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భవాని రాజశేఖర్ ఘన విజయం

**గ్రామ సమస్య ల పరిష్కారం దిశగా, గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా భవాని రాజశేఖర్**

**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రభాత సూర్య) :** ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసిన ఫలితాలు వెలువడ్డాయి. ఓట్ల లెక్కింపులో, భవాని రాజశేఖర్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి స్వప్న సురేష్ పై 613 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయం మహిళా నాయకత్వంపై చిన్న ముప్పారం ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరోసారి చాటింది. భవాని రాజశేఖర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఓటేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, అలాగే మన ఊరి లో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించే విధంగా నేను ముందుకు వెళ్తాను, గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తా, అంటూ భవాని రాజశేఖర్ తెలియజేశారు.





పెద్ద మసీద్ లో ప్రత్యేక ప్రార్ధన చేసినసిపిఐ పార్టీ బలపరిచిన
కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12( ప్రభాత సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని పెద్ద మసీద్ లో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి అనంతరం బుధవారం రోజున జరగబోయే స్థానిక సర్పంచ్ ఎలక్షన్లో అనునిత్యం నేను ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని మంచికి చెడుకు ముందుంటున్నానని సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి క్రమ సంఖ్య 1 ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ముస్లిం సోదరులను ఓటు అభ్యర్థించారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన డివిజన్ పేరు ను మార్చండి

ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రాన్ని అందజేసిన పలువురు నాయకులు



**కూకట్ పల్లి, డిసెంబర్ 12 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే కమలా ప్రసన్న నగర్ డివిజన్ స్థానంలో ఆస్బెస్టాస్ కాలనీ , వెంకటేశ్వర్ నగర్ లేదా పాపి రెడ్డి నగర్ డివిజన్ గా ఏర్పాటు చేయాలని వివిధ కాలనీలకు చెందిన నేతలు, స్థానికులు పెద్ద ఎత్తున శుక్రవారం ఎమ్మెల్యే గాంధీని కలిసి వినతి పత్రాన్ని అందజేస్తూ విజ్ఞప్తి చేశారు. ఓట్ల శాతాన్ని, పేద, మధ్యతరగతి ప్రజలను, ఇతర విభాగాలను పరిగణములకు తీసుకొని ఈ మూడు బస్తీలలో ఏదో ఒక బస్తీని నూతనంగా చేపట్టబోయే డివిజన్ గా అవకాశం కల్పించాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి, హనుమాన్ నగర్ అధ్యక్షులు ఏం విటల్, ఆస్బెస్టాస్ కాలనీ కాలనీ అధ్యక్షులు నరేష్, ప్రగతి నగర్ వన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు, ప్రగతి నగర్ టు ప్రధాన కార్యదర్శి విజయ్, హరి ప్రసాద్, హనుమంతరావు, నరసింహారావు, కె.వి.రాజు కనకా రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## సర్పంచిగా అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా...

గుడ్డి పద్మావతి అశోక్ గౌడ్.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుడ్డి పద్మావతి అశోక్ గౌడ్ ను గెలిపిస్తే గ్రామని అభివృద్ధి పదంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. అయితే తను అధికారంలో లేకున్నా గ్రామంలో అనేక రకాల పనులు చేశానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. తన భార్యను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు తీరుస్తానని, ప్రతి వీధిలో సిసి రోడ్లు వేయిస్తానని, ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని పేదలకు అందిస్తానని, ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ గృహాన్ని మంజూరు చేయిస్తానని, నిరుద్యోగులకు ఉద్యోగ సమస్య పరిష్కరిస్తానని, అనారోగ్యంతో ఉన్నవారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తానని, గ్రామంలో ఉన్న మంచినీటి సమస్యలు తీరుస్తానని, మన గ్రామంలో జరగబోయే గ్రామదేవతల పండుగలకు విద్యుత్ సౌకర్యం, వివిధ రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని, బతుకమ్మ పండుగకు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువు కట్టపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామంలో ఆడపిల్ల పుడితే ఆమె పేరున 5000 రూపాయలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేస్తానని తెలిపారు. గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం కాకుండా గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజలకు అర్థమయ్యే విధంగా సమాచారం ఇస్తానని అశోక్ గౌడ్ తెలిపారు. ఈనెల 17న జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన భార్యను అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలిపించాలని ఆయన రెడ్డిపల్లి గ్రామ ప్రజలను కోరారు.

# ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా....

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఈటూరి వర్ష సుదీప్



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలో స్థానిక సంస్థల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఈటూరి వర్ష సుదీప్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. శుక్రవారం రోజు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను కలుస్తూ తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్నారు. గత పది సంవత్సరాల నుండి అధికారంలో లేకపోయినా గ్రామంలో వివిధ రకాల స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషి చేశామని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఈ ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల ముందుండి అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారం ఉన్న సమయంలో మిషన్ భగీరథ పనులు, చెరువులు,కుంటలు, హనుమాన్ మందిర్ ముందు ఉన్న అలుగు, బతుకమ్మ మెట్లు, సిసి రోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనము, మురికి కాలువలు అనేక రకాల అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. ఈనెల 17న జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో నన్ను సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలోని మిగిలి ఉన్న సమస్యలను పూర్తి చేసి అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్లు, గ్రామంలో మంచినీటి సమస్య తీరుస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తానని, గ్రామానికి అంగన్వాడీ భవనాన్ని మంజూరు చేయిస్తానని, అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేస్తానని, మహిళా సమాఖ్య భవనం మంజూరు చేయిస్తానని, గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కారం చేస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. ఈ నెల 17న జరగబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# యూనివర్శల్ హెల్త్ కవరేజ్ డే 2025పై అవగాహనా కార్యక్రమం





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12 :** యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే-2025ను పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డి లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి ఆర్థిక భారము లేకుండా నాణ్యమైన వైద్య సేవలు అందేలా యూనివర్శల్ హెల్త్ కవరేజ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని, ప్రభుత్వ ఆరోగ్య పథకాలు, బీమా పథకాలు, ఎమర్జెన్సీ సేవల గురించి ప్రజలకు అవగాహన పెంచడం ముఖ్యమని వివరించారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలు సమానంగా వైద్య సేవలు పొందేలా ప్రభుత్వ చర్యలపై చట్టపరమైన అవగాహన అవసరమని తెలిపారు. తల్లి-శిశు ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్యం, దివ్యాంగులకు ప్రత్యేక వైద్య సేవల ప్రాముఖ్యతను వివరించారు. సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోవడం, చిన్న చిన్న వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అరోజ్యశ్రీ, ఉచిత పరీక్షలు, 104/108 వంటి ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆసుపత్రుల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్ల ద్వారా పేద అర్హులైన రోగులకు చట్టపరమైన మార్గనిర్దేశం అందిస్తామని పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో సమానత్వం, రోగి గౌరవం, అవగాహన పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాల కోసం పాటుపడేవారిని ఎన్నుకోవాలి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు







**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12( ప్రభాత సూర్య):** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామాల కోసం పాటుపడేవారిని, అందరూ మెచ్చిన మంచి నాయకులని ఎంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికల్లో బాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మూడవ విడత పోలింగ్ జరిగే మండలాల్లో ఓటు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. నారాయణపూర్ మండల కేంద్రంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, అడ్డగూడూరు మండల కేంద్రంలో తాసిల్దార్ శేషగిరి రావు, ఎంపీడీవో, గుండాల మండల కేంద్రంలో అడిషనల్ డిఆర్డిఓ సురేష్, ఓటర్లకు ఓటు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా ఓటర్లతో తమ ఓటును డబ్బుకు ,మద్యానికి, ఇతరత్ర ప్రలోభాలకు లొంగకుండా నిజయమైన , ఒక మంచి సర్పంచ్ కానీ వార్డు మెంబర్ ను కానీ ఎంచుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కుప్రజాస్వామ్య పునాది అని,ఓటరు గా నమోదు అయిన ప్రతీ ఒక్కరు ఓటు వేయాలన్నారు. ఓటు హక్కు వినియోగం, అవగాహన ర్యాలీలు విద్యార్థులకి అవగాహన కల్పించడం వలన వాళ్ళు వాళ్ల ఇంట్లో పెద్ద వాళ్ళకి చెప్పడంతో మార్పు వస్తుందన్నారు. ఇప్పుడు విద్యార్థుల కావొచ్చు కానీ రాబోయే రోజుల్లో విద్యార్థులందరూ ఓటర్ లు అవుతారన్నారు. ఓటర్లు డబ్బులకు , మద్యానికి , గిఫ్ట్ లకి,బిర్యానీకి లేక వేరే ఇతర కానుకలలు ఇచ్చేవారికి ఓటు వేస్తే ఎన్నికల తర్వాత గెలిచిన అభ్యర్థిని గ్రామం అభివృద్ధి పై అడిగే హక్కుని కోల్పోతాం అన్నారు. మీ ఇంట్లో లేదా మీరు కలిసి పని చేసే చోట మంచి నాయకులను ఎంచుకోవడం వలన మన గ్రామం అభివృద్ధి చెందుతుందని చర్చించుకోవాలన్నారు. అభ్యర్థులు ఇచ్చే ప్రలోభాలకు లోబడకుండా ఒక మంచి వ్యక్తిని అందరూ మెచ్చే విధంగా ఎంచుకోవాలన్నారు.

ఎవరికి ఓటు వేస్తే మనకి ఉపయోగం ఉంటుందని, అవసరానికి ఎవరైతే అందుబాటులో ఉంటారో, ఎవరు అభివృద్ధి చేస్తారో అని అందరూ కలసి చర్చించుకోవాలన్నారు. గ్రామాలు బాగున్నపుడే పట్టణాలు , నగరాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాలు బాగుండాలంటే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. ఇటీవల మన జిల్లాలో బొమ్మల రామారం, వలిగొండ మండలాల్లో ఓటు అవగాహన పై ర్యాలీలు, ఓటు అవగాహన చైతన్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఓటర్లు అవగాహన కలిగి కొంతమంది మహిళా ఓటర్లు మేము మా ఓటు హక్కును అమ్ముకోము అని స్వతహాగా వాళ్ల ఇండ్ల ముందు బోర్డులు పెట్టి ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హత్నూర మండలం లో పార్టీల వారీగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు





ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 12 : సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం మొదటి విడత ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల సర్పంచుల వివరాలు ఇలా ఉన్నాయి. హత్నూర మండలం లో 34 గ్రామపంచాయతీలకు జరిగిన సర్పంచి ఎన్నికల్లో 18 కాంగ్రెస్ పార్టీ కాగ 13 బి ఆర్ ఎస్ రెండు బీజేపీ ఒకటి స్వతంత్ర అభ్యర్థులు గెలుపొందారు.కాంగ్రెస్ నుంచి కోటంల వెంకటేష్( కాంగ్రెస్ ) కాసాల,వావిలాల సంగీత నర్సింలు (బి ఆర్ ఎస్) దౌల్తాబాద్, బంటు రాయుడు పాల్పనూర్, (బి ఆర్ ఎస్ )నల్లోల్ల ఎల్లయ్య హత్నూర,(బి ఆర్ ఎస్ )లఖావత్ మాధవి రమేష్ నాయక్,కొత్తగూడెం (బి ఆర్ ఎస్) మాధవి బాబు యాదవ్,కొడిప్యాక(బి ఆర్ ఎస్)ఎల్లకొండ ప్రమీల సాయిలు ,నస్తీపూర్ (బి ఆర్ ఎస్) ఎరుకలీ బుచ్చయ్య,నవాబ్ పేట,మన్నే రాధ రమేష్ మంగాపూర్(బి ఆర్ ఎస్) బేగరీ మల్లేశం ,దేవులపల్లి,(బి ఆర్ ఎస్)శోభా రాణి లింగం గౌడ్ ,బ్రాహ్మణ గూడెం(బి ఆర్ ఎస్)నవీన్ గౌడ్,మధుర(బి ఆర్ ఎస్) రామని సురేఖ,సికింద్లాపూర్(బి ఆర్ ఎస్)తులసి బాయి, లక్మా తండా(బి ఆర్ ఎస్) మెల్లిగారి జైపాల్ ,రెడ్డి ఖానాపూర్(బీజేపీ)రామరాజు,చందాపూర్(బీజేపీ)కుంట కింది నిర్మల ,మల్కాపూర్ ఇండిపెండెంట్ మామిడి గారి గంగా రెడ్డి,బోర్పట్ల(కాంగ్రెస్)బ్యాగరి శ్రీహరి , గుండ్ల మాచునూర్ (కాంగ్రెస్) ధన లక్ష్మీ ,కోనంపేట(కాంగ్రెస్)వారాల వీరేశం,నాగారం (కాంగ్రెస్) మన్నే లక్ష్మీ, షేర్ ఖాన్ పల్లి(కాంగ్రెస్) పోచ గౌడ్ రొయ్యపల్లి(కాంగ్రెస్)మన్నే పద్మ ,ఎల్లమ్మగూడెం(కాంగ్రెస్)చాకలి స్వప్న,వడ్డేపల్లి(కాంగ్రెస్) కర్రే లక్ష్మి, షాదుల్లా నగర్ (కాంగ్రెస్)బ్యాగరి యాదగిరి,ముచ్చర్ల(కాంగ్రెస్)ఎల్లకొండ స్వరూప,తుర్కల ఖానాపూర్(కాంగ్రెస్)దానంపల్లి సుజాత సత్యం, కొన్యాల (కాంగ్రెస్) ప్రవీణ శ్రీనివాస్ రెడ్డి , చిక్ మద్దూర్ (కాంగ్రెస్)నడిగపు శిరీష,నాగుల్ దేవులపల్లి(కాంగ్రెస్)భూపాల్ రెడ్డి,సిరిపురం(కాంగ్రెస్)బండమీది రాజు,గోవింద్ రాజ్ పల్లి(కాంగ్రెస్)అయ్యన్నోళ్ల మమత, చింతల్ చెరువు (కాంగ్రెస్)లు విజయం సాధించారు.

# మధ్యాహ్న భోజనం వికటించి 44 మంది విద్యార్థులకు అస్వస్థత.....

## మధ్యాహ్న భోజనం చేసిన గంట తర్వాత కడుపు నొప్పితో బాధపడ్డ విద్యార్థులు....




**మాదాపూర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో గల చందానాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం భోజనం వికటించి సుమారు 44మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.పాఠశాలలో మొత్తం 107 మంది విద్యార్థులు ఉండగా అందులో 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థుల తలిదండ్రులు పిల్లలు ఇంకా ఇంటికి రాకపోవడంతో సాయంత్రం 5 గంటల సమయంలో పాఠశాలకు వెళ్ళి ఉపాధ్యాయులను అడుగగా వారికి ఫుడ్ పాయిజన్ అయిందని, దవాఖానాకు తరలించినట్లు తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలకు ఇంత జరిగినా కనీసం సమాచారం ఇవ్వలేనందున ఉపాధ్యాయులపై మండిపడ్డారు. ఇదిలా ఉండగా మధ్యాహ్న భోజనం సమయంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుమిత్రకు ఎలక్షన్ డ్యూటీ ఉండటంతో పాఠశాలకు రాలేకపోవడంతో తోటి ఉపాధ్యాయుల వద్ద విద్యార్థుల తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు లేకపోవడంతో తల్లిదండ్రులకు సమాచారం అందిచలేకపోయామని ఎంఈఓ వెంకయ్య అన్నారు. విద్యార్థులను వెంటనే దవాఖానాకు తరలించడంతో ఎవరికి ప్రాణనష్టం జరుగలేదని చెప్పారు. పలువురి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం గురించి వివరాలు అడుగగా పాయసం తిన్నప్పటి నుండి వాంతులు, కడుపు నొప్పి అయిందని, పాయసంలోనే ఏదైనా కలిసిందేమోనని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అనుమానిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

మధ్యాహ్న భోజనం తిన్న కొద్దిసేపటికే విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. అస్వస్థతకు గురైన 44 విద్యార్థుల్లో 6 ఆరుగురి పరిస్థితి కాస్త విషమంగా ఉండడంతో, వారిని వెంటనే నానక్ రామ్ గూడలోని రెయిన్ బో ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. మిగతా విద్యార్థులను కొండాపూర్ లో నీ డిస్ట్రిక్ట్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. భోజనం వికటించడం వల్లే పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయ్యిందని వైద్యులు నిర్ధారించారు.

**రాష్ట్ర ఆహార కమిషన్ ఆగ్రహం తర్వాత కూడా మార్పు లేదు**

మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఇంతటి తీవ్రమైన ఘటన జరగడం ఇది తొలిసారి కాదు. ఇటీవలే రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమలాదేవి ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా వంటకాల నాణ్యత చూసి ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "అన్నం ఉడకలేదు, కూరలు ఇలాగే వండుతారా? ఇదే వంటలను మీ పిల్లలకు పెడతారా?" అంటూ ఆమె మధ్యాహ్న భోజన ఏజెన్సీపై తీవ్ర స్థాయిలో మండిపడిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు హెచ్చరించిన తర్వాత కూడా ఏజెన్సీ తీరులో ఎలాంటి మార్పు రాకపోవడం, తాజాగా శుక్రవారం నాడు ఆహారం వికటించి పిల్లలు అస్వస్థతకు గురికావడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి

# తప్పుడు ఆరోపణలు చేస్తే కాళ్లు విరగ్గొడుతా

తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ టార్గెట్‌గా జాగృతి అధ్యక్షురాలు కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు, కేటీఆర్, కేసీఆర్‌ను ఒక్క సహాయం కూడా అడగలేదని తెలిపారు. ఉద్యమంలో ఎవరు ఏమి చేశారనేది తాను ఎప్పుడూ చెప్పలేదన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావుతో హరీష్, బీఆర్ఎస్ తనపై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నేతల అక్రమాలు తన దృష్టికి వస్తున్నాయని... అసలు కథ ముందుంది అంటూ కామెంట్స్ చేశారు. నేను మంచి దాన్ని కాదు. కాళ్ళు విరగొడతానంటూ హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. అధికారంలో ఉన్న పదేళ్లలో తాను, తన భర్త ఒక్క పని అయినా అడిగామా అని ప్రశ్నించారు. తాను ఏ తప్పూ చేయలేదని.. బీఆర్ఎస్‌లో 10 ఏళ్లలో ఒక్క రూపాయి సంపాదించ లేదని స్పష్టం



చేశారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు వారం రోజుల్లో క్షమాపణలు చెప్పాలని.. లేదంటే కోర్టుకి ఈడుస్తామని వార్నింగ్ ఇచ్చారు. తనను పార్టీ నుంచి పంపించారని.. అయినా వాళ్ల కళ్ళు చల్లబడలేదా అని వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కిటికీలు తెరిచిందని.. కాంగ్రెస్ డోర్స్ ఓపెన్ చేసిందన్నారు. తనపై ఎవ్వరు ఎలాంటి ఆరోపణలు చేసినా జవాబు చెబుతానన్నారు. బీఆర్ఎస్ హయాంలో చాలా తప్పిదాలు జరిగాయని... అవి తన దృష్టికి వస్తున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ వాళ్ళు తప్పు చేశారనే.. రేవంత్ అధికారంలోకి వచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన లావాదేవీలకు, కాంగ్రెస్‌కు సంబంధం ఉందని ఆరోపించారు. 'నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతా. హరీష్ రావు.. విజ్ఞత అని తప్పించుకుంటున్నారు. లైన్‌లు నేను దాట లేదు. నేను ఇంకా ఊరుకోను ' అంటూ కవిత సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు. 'కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు.




# ఇంటింటి ప్రచారంలో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 12( ప్రభాత సూర్య ):** "నిత్యం ప్రజలలో ఉండే వ్యక్తి నిస్వార్ధపరుడు, పార్టీలకతీతంగా గత 25 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి ధ్యేయంగా!! వ్యక్తిగత జీవితాన్ని సైతం పక్కకు పెట్టి సమాజానికి, మన గ్రామానికి తన జీవితాన్ని కూడా అంకితం చేసిన సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది!! గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలే తప్ప అమలు లేదు

## పాతబస్తీ జనంబాటలో కవిత విమర్శలు

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గాల్లో గురువారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమెల్సీ కల్వకుంట్ల కవిత జాగృతి జనంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. సైదాబాద్‌లో స్టీల్‌బ్రిడ్జి పనులను పరిశీలించి ఐదేళ్లుగా నిర్మాణం జరుగుతున్నా ఇంకా పూర్తి కాకపోవడం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడమే తప్ప నెరవేర్చిందేమీ లేదని విమర్శించారు. పాతబస్తీలో పర్యటిస్తే గోతులమయంగా మారిన రోడ్లు, 30ఏళ్ల క్రితం వేసిన మ్యాన్‌హోళ్లు తప్ప నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు కనిపించడం లేదన్నారు. పురాణ షహర్ కాదు.. హమారా షహర్ అని, అందరితో సమానంగా అభివృద్ధి జరగాలని కోరారు. గౌలిపురా ముంపు ప్రాంతాల సమస్యను పరిష్కరించాలన్నారు. పాతబస్తీ అభివృద్ధికి ప్రభుత్వం తక్కువ బ్టడెట్ ఇచ్చి చిన్నచూపు చూస్తున్నదని ఆరోపించారు. ముసారాంబాగ్ చౌరస్తాలో ఎ?సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో దానిపై ఆధారపడిన చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమయ్యే ప్రమాదముందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. హామీ ప్రకారం విద్యార్థులకు స్కూటీలు ఎప్పుడిస్తారని ప్రశ్నించారు. మలక్‌పేట వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి వ్యాపారులు, హమాలీలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 42 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు, పారిశుధ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. యాకుత్‌పుర నియోజకవర్గం సింగరేణి కాలనీ, ఖాజాబాగ్, చింతల బస్తీల్లో కవిత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుడిసెవాసులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చినా బస్తీల్లో కనీస మౌలిక సదూపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాగృతి నాయకులు శైలజా గౌడ్, రాధాకృష్ణ, ఆశిశ్ దూబె, సాయి తదితరులు పాల్గొన్నారు.

# చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా తొలి విడుత పోలింగ్

**హైదరాబాద్ డిసెంబర్ 1:** రాష్ట్రవ్యాప్తంగా తొలి విడుత ఎన్నికల పోలింగ్ ముగిసింది. బుధవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. మధ్యాహ్నం ఒంటిగంటతో పూర్తయ్యింది. పలుచోట్ల ఒంటిగంట వరకు క్యూలో ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభం కానున్నది. రాత్రి వరకు పోలింగ్ ఫలితాలు ప్రకటించి.. ఉప సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు.తొలి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు నోటిఫికేషన్ విడుదల కాగా.. ఇందులో 396 సర్పంచ్ స్థానాలు, 9,633 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగతా 3,834 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. 12,960 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎస్ఈసీ కమిషనర్ పేర్కొన్నారు. మూడు విడుతల్లో జరుగనున్న పంచాయతీ ఎన్నికల కోసం 93,905 మంది సిబ్బందిని నియమించినట్టు ఎన్నికల అధికారులు తెలిపారు. 3,591 మంది రిటర్నింగ్ అధికారులను, 2,489 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు చెప్పారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా 3,461 పోలింగ్ కేంద్రాలను.. 45,086 బ్యాలెట్ బాక్సులను వినియోగిస్తున్నట్లు చెప్పారు.

# నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

హైదరాబాద్: అగ్రరాజ్యం అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారితో ఏర్పడ్డ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 27 వరకు తెలుగు

# మామను చంపిన అల్లుడు

సంగారెడ్డి: అమీన్ పూర్ లో దారుణం చోటుచేసుకుంది. భార్యను కాపురానికి పంపడం లేదని మామను అల్లుడు హత్య చేసాడు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బీరంగూడలో మామ చిత్తారి చంద్రయ్యను(58) కత్తి తో అల్లుడు అల్లుడు కడావత్ రమేష్ పొడిచాడు. చంద్రయ్య మృతి చెందాడు. అల్లుడు కూతురుతో తరుచూ గొడవ పడుతుండడంతో కూతురు పుట్టింటి వద్దనే ఉంటున్నాడు. భార్యను కాపురాని కి పంపడం లేదని మద్యం మత్తులో మామ చంద్రయ్య పై అల్లుడు రమేష్ కత్తితో దాడి చేసాడు. చంద్రయ్య కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అమీన్ పూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చంద్రయ్య హత్యలో కొన్ని విషయాలు వెలుగు లోకి వచ్చాయి. నిందితుడు రమేష్ తన కన్న కూతురితో అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లి లక్ష్మి పిల్లలు, తండ్రి చందరయ్య ఇంటికి వచ్చేసారు.దీంతో తరచూ భార్య, అత్తింటి వారితో నిందితుడు రమేష్ అలియాస్ రామకృష్ణ గొడవ పడుతున్నాడు. ఈ నేపద్యంలోనే గురువారం రాత్రి మామ చంద్రయ్యను కత్తితో పొడిచి హత్య చేసాడు. హత్య చేసిన సమయంలో కుటుంబ సభ్యులు గొడవను ఆపుదామని వస్తుంటే అందరినీ చంపేస్తానని బెదిరించాడు.

## జాతీయ సంక్షోభాలపై పార్లమెంట్ లో చర్చ అవసరం

### పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

పెద్దపల్లి: దేశం ప్రస్తుతం తీవ్ర అస్థిర పరిస్థితులను ఎదుర్కొంటున్న దని ప్రజలకు నేరుగా ప్రభావం చూపే అంశాలు పార్లమెంట్‌లో చర్చకు రాకపోవడం విచారకర మని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ డీజీసీఏ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చిన రెండేళ్లు అవుతున్నా, ఇండిగో మాత్రం వాటిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ఈ అంశంపై చర్చ తప్పనిసరి కావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ఢిల్లీలో కాలుష్యం 500కి పైగా ఏక్యూఐ చేరి ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుండగా, దీనిపై కూడా ప్రభుత్వం మౌనం వహిస్తున్నద ని విమర్శించారు.దేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ

రూపాయి విలువ పడిపోవడం ఆందోళనకరమని, రూపాయి ఐసీయూలో ఉన్నట్లుగా అనిపిస్తుందన్నారు. నిరుద్యో గం పెరిగిందని, మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఎక్కడ అంటూ ప్రశ్నించారు. పార్లమెంట్‌లో చర్చించాల్సిన అసలు సమస్యలను పక్కన పెట్టి, 150 సంవత్సరాల క్రితం అంశాలపై చర్చ జరగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఎంపీ సలహా ఇచ్చారు. ఏంపీ రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలకు హెూంమంత్రి సమాధానం ఇవ్వకుండా దారి మళ్లించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఎన్నికల కమిషనర్ ఎంపికలో ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని, న్యాయవ్య వస్థపై గౌరవం ఎందుకు చూపడం లేదని ప్రశ్నించారు. ఈ విషయాలను ప్రభుత్వం వ్యక్తిగతంగా కాకుండా దేశ ప్రయోజనంగా తీసుకొని చర్చకు రావాలని ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## రాజాసింగ్ కేసు పెట్టిస్తున్నాడు

**హైదరాబాద్:** మంగళహాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోరక్షక్ కాళ్లు సింగ్పై కేసు నమోదైంది. సోషల్ మీడియా ద్వారా బెదిరించినట్లు మనోజ్ సింగ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి కాళ్లు సింగ్ను స్టేషన్కు పిలిపించి విచారణ నిర్వహిస్తున్నారు.న పై ఎమ్మెల్యే రాజాసింగ్ తన అనుచరులతో తప్పుడు కేసు పెట్టిస్తున్నారని ఆరోపించిన కాళ్లు సింగ్, రాజాసింగ్ను నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చాడు.

## దుబాయి నుంచి కోమా పేషెంట్ ను తెప్పించండి

### దుబాయిలో కోమాలో జగిత్యాల జిల్లావాసి

### స్పందించిన రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై విభాగం

### నిమ్స్ లో వైద్య చికిత్సకు జి. చిన్నారెడ్డి హామీ

జగిత్యాల: దుబాయిలో కోమాలో ఉన్న తన భర్త ఆరెల్లి గంగరాజంను ఇండియాకు తెప్పించాలని జగిత్యాల జిల్లా, జగిత్యాల రూరల్ మండలం పొలాసకు చెందిన రాజవ్వ ఇటీవల హైదరాబాద్ బేగంపేట ప్రజా భవన్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట దరఖాస్తు చేశారు. గుండె సంబంధిత ఆరోగ్య సమస్యతో అకస్మాతుగా అపస్మారక స్థితిలోకి జారిన గంగరాజం (64) నవంబర్ 12 నుంచి దుబాయి అల్-గెసిస్ లోని ఆస్టర్ హాస్పిటల్ లో కోమాలో ఉన్నాడు. వెంటనే స్పందించిన తెలంగాణ ప్రభుత్వ జిఏడి ఎన్నారై విభాగం దుబాయి లోని ఇండియన్ కాన్సులేట్ తో సంప్రదింపులు జరిపింది. తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకారంతో, పేషెంట్ కుటుంబ సభ్యులు సీఎం ప్రజావాణి ఇంచార్జి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డా. జి. చిన్నారెడ్డిని కలిశారు. పేషెంట్ దుబాయి నుంచి హైదరాబాద్ చేరుకున్న తర్వాత నిమ్స్ హాస్పిటల్ లో వైద్యం అందించాలని అయన సంబంధిత అధికారులను ఆదేశించారు. పేషెంట్ గంగరాజం కుమారుడు జలంధర్, దుబాయి లోనే ఉండటం వలన దగ్గరుండి సపర్యలు చేస్తున్నారు. దుబాయి లోని తెలంగాణ సామాజిక సేవకులు రవి డేవిడ్ ఇండియన్ కాన్సులేట్, కంపెనీ యాజమాన్యం, హాస్పిటల్ తో సమన్వయం చేస్తున్నారు.

## నేటి నుంచి 27 వరకు ఆట సేవ డేస్

హైదరాబాద్: అగ్రరాజ్యం అమెరికాలో స్థిరపడ్డ తెలుగు వారితో ఏర్పడ్డ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 27 వరకు తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు జయంత్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సేవా కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్ ను ఎలక్టెడ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, నర్సిరెడ్డి సాయి, తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు అభ్యసించి అగ్రరాజ్యంలో స్థిరపడ్డా మాతృభూమిపై ప్రేమతో 35 ఏళ్ల క్రితం తమ సంఘం ఆవిర్భవించిందని చెప్పారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలతో తెలుగు వారికి అన్ని రకాలుగా సేవలు చేయాలన్న లక్ష్యంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. హైదరాబాదు విశాఖపట్నం తో పాటు గ్రామీణ మండల ప్రాంతాలలో కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈ ఏడాది మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంపై యువతకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ రాష్ట్ర మంత్రులు హాజరవుతారని చెప్పారు. ఈనెల 27న రవీంద్ర భారతిలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమం తో కార్యక్రమాలు ముగుస్తాయని చెప్పారు.

## గోవిందరావు పేట సర్పంచ్‌గా శ్రీలత ఎన్నిక

### ఫలించని మంత్రి సీతక్క ప్రచారం

ములుగు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ములుగు జిల్లా మేజర్ గ్రామపంచాయితీ గోవిందరావు పేట సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపర్చిన శ్రీలత ఎన్నికయ్యారు. గురువారం

# అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి



తాండూర్: గ్రామాల అభివృద్ధికి పాటుపడే, గ్రామ అభ్యున్నతికి కట్టుబడి ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనె స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని మాదారం ,మాదారం త్రీ ఇంక్లైన్ ,రాజీవ్ నగర్, అచలాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించి, రోడ్ షో చేపట్టారు .ఈ సందర్భంగా మాదారం ఐ ఎన్ టి యు సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని టిఆర్ఎస్ పార్టీకి అప్పగిస్తే ,కెసిఆర్ కుటుంబం రాష్ట్రాన్ని దోచుకొని తెలంగాణ రాష్ట్రంపై 8 లక్షల కోట్ల అప్పును చేసిందన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీలను ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి మహిళలకు ఉచిత బస్సు, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత కరెంటు ,ఏకకాలంలో రైతులకు రుణమాఫీ ,500 రూపాయలకే గ్యాస్, రైతు భరోసా నిధుల విడుదల తోపాటు ప్రతి గ్రామంలో వాడవాడన సిసి రోడ్లతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత పదేళ్ల పాలనకు, ఈ రెండేళ్ల అభివృద్ధికి తేడాను గమనించి అభివృద్ధి చేసిన కాంగ్రెస్ అభ్యర్థులకే ఎన్నికల్లో పట్టం కట్టాలన్నారు . ఓటమి భయంతోనే ప్రతిపక్ష బిజెపి బిఆర్ఎస్ లు కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణ చేస్తున్నాయన్నారు మాదారం ఓపెన్ కాస్ట్ అయితే గనక ప్రతి ఒక్కరికి పునరావాసం కల్పించడంతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పించేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా అభ్యర్థులంతా కలిసి మాదారం గ్రామస్తులకు వాగ్దానం చేశారు గ్రామంలోని ప్రధాన సమస్య అయిన కోతుల సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామన్నారు కాంగ్రెస్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులందరినీ గెలిపిస్తే గెలిచిన వెంటనే సొంత ఖర్చులతో కోతులను పట్టిస్తామని హామీ ఇచ్చారు ఒకవేళ హామీని నెరవేర్చుకొని పక్షంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో ఓటు అడగబోమని స్పష్టం చేశారు. ఆయా కార్యక్రమాల్లో డిసిసి ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యాయులు పేరం శ్రీనివాస్ సింగల్ విండో వైస్ చైర్మన్ కడారి రత్నాకర్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు సింగిల్ విండో మాజీ చైర్మన్ దామోదర్ రెడ్డి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్ సర్పంచ్ అభ్యర్థులు పుట్ట శ్రీనివాస్ కృష్ణ పెళ్లి లక్ష్మీనారాయణ మామిడాల లలిత తదితరులు ఉన్నారు

## శుక్రవారం సభతో మహిళల్లో ఆరోగ్యంపై అవగాహన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




కరీంనగర్: శుక్రవారం సభ కార్యక్రమం ద్వారా జిల్లాలో మహిళలకు తమ ఆరోగ్యం, పిల్లల పోషణ పట్ల అవగాహన వస్తోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ అంగన్వాడీ కేంద్రం పరిధిలో నిర్వహించిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ ద్వారా మహిళలకు ప్రభుత్వ కార్యక్రమాల అవగాహన మాత్రమే కాకుండా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. దీనివల్ల చాలామంది మహిళలు రక్తహీనత గురించి తెలుసుకుని అధిగమించారని అన్నారు. తమ పిల్లలు ఎంత బరువు, ఎంత ఎత్తు ఉండాలి అనే విషయం పట్ల తల్లులకు అవగాహన పెరుగుతోందని తెలిపారు. తద్వారా పిల్లలకు పోషకాహారం అందజేస్తూ వారి ఆరోగ్యాన్ని సంరక్షిస్తున్నారని తెలిపారు. ఆటపాటలతో కూడిన అంగన్వాడీ విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. అంగన్వాడీల్లో పిల్లల బరువులు, ఎత్తు కొలుస్తూ వారు పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండేలా చూస్తారని అన్నారు. పోషకాహారంతో పాటు ఆలనా పాలన చూసే అంగన్వాడి కేంద్రాలలో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఎవరైనా దివ్యాంగ పిల్లలు ఉన్నట్లయితే వారిని భవితా కేంద్రాల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ దవాఖానాలు, ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని, బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ కేంద్రాల నుంచి ఉచితంగా మందులు స్వీకరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు 4 ఏ. ఎన్. సి పరీక్షలు చేయించుకోవాలని, ఎంతో ఖరీదైన టీఫా వంటి స్కానింగ్ సౌకర్యం కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబితా కుమారి, మెడికల్ ఆఫీసర్ ప్రణవ్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి కేంద్రం కౌన్సిలర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో ప్రొఫెసర్ నమ్మించి మోసం

హైదరాబాద్,డిసెంబర్ 12: విద్యార్థులకు మార్గదర్శనం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక ప్రొఫెసర్, హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూలో దారుణానికి ఒడిగట్టాడు. అదే యూనివర్సిటీలో పనిచేసే ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళను ఉద్యోగం నుంచి తీసేస్తానని బెదిరించి.. పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మోసం చేసిన ఆ కీచక ప్రొఫెసర్, బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.ప్రొఫెసర్ అంటే ఉద్యోగం కాదు.. అది ఒక పవిత్రమైన బాధ్యత. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే యువతకు పాఠాలు చెప్పి.. మార్గదర్శ నం చేయాల్సిన స్థానంలో ఉన్న ఒక వ్యక్తి.. ఇంతటి నీచమైన పనులకు పాల్పడటం క్షమించ రాని నేరం. విద్యాబుద్ధులు నేర్పే ఆలయం లాంటి విశ్వవిద్యాలయంలో ఇలాంటి దారుణాలు చోటుచేసుకోవడం.. యావత్ మానవత్వానికే సిగ్గుచేటు. హైదరాబాద్‌లోని ప్రముఖ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ లో జరిగిన ఒక ఘటన విద్యా వ్యవస్థకే మచ్చ తెచ్చింది.నమ్మించి మోసం... జేఎన్‌టీయూలో పనిచేసే ఒక ప్రొఫెసర్, అదే యూనివర్సిటీలో ఉన్న ఒక గెస్ట్ ఫ్యాకల్టీ మహిళపై దారుణానికి ఒడిగట్టాడు. వీరిద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందినవారమని నమ్మించి.. మొదట బాధితురాలిని తన బుట్టలో వేసుకున్నాడు. ఆ తర్వాత అసలు రంగు బయటపెట్టాడు.ఆ ప్రొఫెసర్.. నిన్ను ఉద్యోగం నుంచి తీసేస్తాను అంటూ నిత్యం బెదిరింపులకు పాల్పడుతూ.. ఆమెపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. భయంతో ఆమె ఈ విషయాన్ని ఎవరికీ చెప్పలేకపోయింది. పని ఉందనే సాకుతో బాధితురాలిని అర్ధరాత్రి వరకు తన ఛాంబర్‌లో ఉంచుకోవడం.. దీనివల్ల ఆమె భార్యాభర్తల మధ్య విభేదాలు రావడం.. చివరకు ఆ ప్రొఫెసర్ ఆమె కాపురాన్ని కూడా కూల్చేయడం జరిగింది. ఒంటరిగా ఉంటున్న బాధితురాలి నిస్సహాయతను అవకాశంగా మలుచుకున్న ఆ కీచక ప్రొఫెసర్, శారీరకంగా.. మానసికంగా మరింతగా వేధించాడు. రోజురోజుకూ ప్రొఫెసర్ వేధింపులు పెరిగిపోవడంతో.. వాటిని తట్టుకోలేకపోయిన బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ఆఖరికి ధైర్యం చేసి పోలీసులను ఆశ్రయించగా.. కేపీహెచ్‌బీ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## మగవాళ్ల కష్టాలను అర్థం చేసుకున్న రాజ్యసభ ఎంపీ

హైదరాబాద్, డిసెంబర్ 12: భారతదేశంలో పురుషుల హక్కులు, సంక్షేమం కోసం దీర్ఘకాలం నుంచి నడుస్తున్న పోరాటానికి పార్లమెంటరీ మార్గం సుగమమైంది. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ డిసెంబర్ 6న 'నేషనల్ కమిషన్ ఫర్ మెన్ బిల్, 2025'ను రాజ్యసభలో ప్రవేశపెట్టారు. . ఇది ప్రైవేట్ మెంబర్ బిల్. సాధారణంగా ప్రైవేటు మెంబర్ బిల్లులు ఆమోదం పొందడం దాదాపుగా అసాధ్యం. ఈ చట్టం ద్వారా పురుషుల హక్కులను కాపాడేందుకు స్వతంత్ర చట్టపరమైన సంస్థను ఏర్పాటు చేయాలని, లింగ-వివక్ష చూపని చట్టాలు అమలు చేయాలని, త్వరిత కోర్టులు, తప్పుడు కేసులకు కఠిన శిక్షలు విధించాలని ఎంపీ అశోక్ కోరుతున్నారు. భారతదేశంలో మహిళల హక్కుల కోసం నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ వంటి సంస్థలు ఉన్నప్పటికీ, పురుషుల సంక్షేమానికి ఎటువంటి ప్రత్యేక సంస్థ లేకపోవడంపై కొంత కాలంగా చర్చ జరుగుతోంది. డాక్టర్ అశోక్ కుమార్ మిట్టల్ ప్రవేశ పెట్టిన ఈ బిల్, పురుషులు ఎదుర్కొంటున్న సమస్యలైన ఆత్మహత్యల రేటు పెరగడం, సెక్షన్ 498%ూ% , తప్పుడు కేసులు, కుటుంబ కోర్టుల్లో ఆలస్యాలు వంటి అంశాలను చర్చించి పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. డేటా ప్రకారం, భారతదేశంలో పురుషుల ఆత్మహత్యలు మహిళల కంటే ఎక్కువగా ఉన్నాయని, చట్టాలు లింగ-పక్షపాతంతో ఉన్నాయని అశోక్ కుమార్ వాదిస్తున్నారు.

**బిల్ ప్రధాన లక్ష్యాలు: నేషనల్ కమిషన్ ఏర్పాటు :** పురుషుల హక్కులు, సంక్షేమం కోసం స్వతంత్ర చట్టపరమైన సంస్థను ఏర్పాటు చేయాలి. ఈ కమిషన్ ఫిర్యాదులు వినడం, చట్టాల సమీక్ష, విధాన సలహాలు ఇవ్వడం వంటి బాధ్యతలు చేపట్టాలి.

## తొలివిడతలో గెలుపుతో బాధ్యత మరింత పెరిగింది

### టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్ డిసెంబర్ 12 :** కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని స్పష్టమైందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల తొలివిడతలో ఘనవిజయం సాధించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇది సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యకర్తల విజయం అని.. అన్ని వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామని తెలియజేశారు. ఈ గెలుపుతో ప్రజల పట్ల తమ బాధ్యత మరింత పెరిగిందని, 2,3 దశల్లోనూ ఇలాంటి ఫలితాలే వస్తాయని మహేష్ గౌడ్ అన్నారు. ఓట్ చోరీతోనే తెలంగాణలో బిజెపి ఎంపిలు గెలిచారని, తెలంగాణలో 8 మందిని ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపిలు ఉన్న బిజెపి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలిచింది ఎంత? అని బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపిలకు వేసిన ఓట్లు ఎక్కడికి పోయాయి? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ నేతల బాగోతాలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బయటపెడుతోందని, కవిత ఆరోపణలపై దర్యాప్తు జరపాలని సిఎం రేవంత్ రెడ్డిను కోరతానని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# పంచాయితీ ఎన్నికల్లో రేవంత్ సత్తా

## టఫ్ ఫైట్ ఇచ్చిన బీఆర్ఎస్




తెలంగాణలో జరిగిన తొలివిడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల హవా స్పష్టంగా కనిపించింది. అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఏకగ్రీవాలను కూడా కలుపుకొని కాంగ్రెస్ మద్దతుదారులు 2,383 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. సిద్దిపేట జిల్లా మినహా రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుచుకుంది. ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారు సర్పంచులు కావడంతో తొలి విడత ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి తొలి గోల్ కొట్టారని కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటోంది. పలు చోట్ల ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీ గట్టిపోటీ ఇచ్చింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు తెలిపిన 1,146 మంది సర్పంచ్ అయ్యారు. బీజేపీ 200 లోపు స్థానాలు నెగ్గింది. ఈ విడతలో స్వతంత్ర అభ్యర్థులు 455 పంచాయతీల్లో విజయం సాధించగా, వీటిలో సీపీఎం 14, సీపీఐ 16 చోట్లకు పైగా కైవసం చేసుకున్నాయి. చలిగాలులు వీస్తున్నప్పటికీ, ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉదయం ఆరు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పంచాయతీ ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలైంది. కొందరు వృద్ధులు అంబులెన్స్‌లో పోలింగ్ కేంద్రాలకు రాగా, పసి పిల్లలతో మహిళలు, దివ్యాంగులు సైతం పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేశారు. మొత్తం 53,57,277 మందికి గాను 45,15,141 మంది ఓటు వేశారు. వీరిలో అత్యధికంగా మహిళలు 23,15,796 మంది ఓటు హక్కు వినియోగించుకోగా, పురుషులు 21,99,267, ఇతరులు 78 మంది తొలి విడత ఎన్నికల్లో ఓటు వేశారు. తొలివిడత పంచాయతీ ఎన్నికలు జరిగిన ప్రాంతాల్లో 396 పంచాయతీలు ఏకగ్రీవం కాగా, 3,834 సర్పంచి, 27,678 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 84.28 శాతం ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యల్పంగా 71.79 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్‌కు గట్టి పట్టున్న నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది.

ఏ జిల్లాల్లో ఎవరిది ఆధిపత్యం..

కొన్నిచోట్ల ఓట్ల లెక్కింపులో స్వల్ప తేడా ఉండడం రెండు, మూడుసార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. దీంతో లెక్కింపు అర్ధరాత్రి దాటాకా కూడా ఓట్ల లెక్కింపు కొనసాగింది. నల్గొండ, యాదాద్రి, ఖమ్మం, ములుగు, మెదక్, వరంగల్, జయశంకర్ భూపాలపల్లి, సూర్యాపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు ఎక్కువ పంచాతీయల్లో విజయం సాధించారు. సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ సత్తా చాటి ఎక్కువ స్థానాలు నెగ్గింది. మహబూబ్‌నగర్, వనపర్తి, హనుమకొండ, మహబూబాబాద్, భద్రాద్రి, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టిపోటీ ఇచ్చింది. వార్డు సభ్యుల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ మద్దతిచ్చిన అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయం సాధించారు. మొత్తంగా చూస్తే తొలి విడత ఎన్నికల్లో బీఆర్ఎస్ కంటే రెండు రెట్ల స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్‌లుగు గెలుపొందారు

# లొంగిపోయిన ప్రభాకరరావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్ రావు పీఎస్‌లో లొంగిపోయారు. ఫిజికల్ గా టార్చర్ చేయవద్దని పోలీసులకు సుప్రీంకోర్టు ఆదేశించడం తెలిసిందే. ప్రభాకర్ రావును కొన్ని గంటలపాటు విచారించనున్నారు. అనంతరం మేజిస్ట్రేట్ ఎదుట ఎస్ఐబీ మాజీ చీఫ్ ను హాజరు పరిచారు.తెలంగాణలో గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నాయకులు, నటీనటులు, న్యాయమూర్తులు, పారిశ్రామిక వేత్తలతో సహా పలువురి ఫోన్లను చట్టవిరుద్ధంగా ట్యాప్ చేశారనే ఆరోపణలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసును దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. దర్యాప్తులో భాగంగా ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో (%ూ×దీ%) మాజీ అధికారులు ప్రవీణ్ రావు, నల్లమాసు శివశంకర్, మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ తిరుపతన్న వంటి కీలక పోలీసు అధికారులను అరెస్ట్ చేసి విచారించారు. ఈ పోలీస్ అధికారులు తమ అధికార పరిధిని దుర్వినియోగం చేస్తూ రాజకీయ నాయకుల ఆదేశాల మేరకే ట్యాపింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ కేసులో అత్యంత కీలకమైన నిందితుడు, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావుపైనే ప్రస్తుతం దర్యాప్తు కేంద్రీకృతమై ఉంది. ట్యాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఇటీవల స్వదేశానికి తిరిగి వచ్చి పలుమార్లు సిట్ విచారణకు హాజరయ్యారు. ఈ దశలో అరెస్ట్ నుంచి సుప్రీంకోర్టు రక్షణ కల్పించినప్పటికీ, ఆయన దర్యాప్తునకు సహకరించడం లేదని, ముఖ్యంగా డిజిటల్ సాక్ష్యాలు ఉన్న ఐక్లౌడ్ అకౌంట్ పాస్‌వర్డ్‌లు ఇవ్వడానికి నిరాకరించి, సాక్ష్యాలను ధ్వంసం చేశారని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది.నిందితుడు ప్రభాకర్ రావు



దర్యాప్తునకు సహకరించడం లేదన్న వాదనలు, సాక్ష్యాల ధ్వంసం ఆరోపణలను పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు కల్పించిన అరెస్ట్ రక్షణను తొలగించి, వెంటనే జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ (సిట్) ఎదుట లొంగిపోవాలని ప్రభాకర్ రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు లొంగిపోయిన తర్వాత ఆయనను ఫిజికల్ టార్చర్ చేయకుండా, చట్ట ప్రకారమే విచారణ చేయాలని సిట్‌ను కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశం ఈ కేసు దర్యాప్తులో ఒక పెద్ద మలుపుగా పరిగణించబడుతోంది.ప్రస్తుత దర్యాప్తులో భాగంగా అరెస్టయిన అధికారులు తమ వాంగ్మూలాలలో గత సీఎంఓలోని కొంతమంది పెద్దల ప్రస్తావన తెచ్చినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్‌తో పాటు, అక్రమ నిఘా, బెదిరింపులు, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడటం వంటి అభియోగాలు నమోదయ్యాయి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పదేళ్లుగా ఓఎస్‌డీగా పనిచేసిన పీ. రాజశేఖర్ రెడ్డి వంటి ఇతరులను కూడా సిట్ ప్రశ్నించింది. ప్రభాకర్ రావు లొంగిపోయి కస్టడీ విచారణకు సహకరిస్తే, ట్యాపింగ్ నెట్‌వర్క్ డొంక మరింత కదిలి, ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి రాజకీయ ప్రముఖుల పాత్రలు బహిర్గతమవుతాయని భావిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్ర పోలీసుల పని తేలిక చేసింది.

# ప్రేమే గెలిచింది..తల్లిపై కూతురు గెలుపు

**జగిత్యాల, ప్రభాత సూర్య :** తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో తొలి విడత సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. ఫలితాలు కూడా వచ్చేశాయి. డిసెంబర్ 11 గురువారం తొలి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించగా.. అర్ధరాత్రి 2 గంటల వరకు ఫలితాలు వెల్లడయ్యాయి. ఈ పంచాయతీ ఎన్నికల్లో పలు ప్రాంతాల్లో చిత్ర విచిత్ర సంఘటనలు వెలుగు చూశాయి. వీటిలో ఓ చోట మాత్రం రసవత్తర పోరు జరిగింది. కారణం అక్కడ తల్లి, కుమార్తెలు ఇద్దరు బరిలో నిలవగా.. కుమార్తె విజయం సాధించింది.అసలు మ్యాటర్ అది కాదు ఇక్కడ. సదరు కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందని.. తల్లిదండ్రులు ఆమెను ఇంటి నుంచి పంపేశారు. కొన్నాళ్లుగా మాట్లాడటం లేదు. అలాంటిది తల్లి, కుమార్తె ఇద్దరు సర్పంచి పదవికి పోటీ పడటం ఆసక్తికరంగా మారగా.. చివరకు పంచాయతీలో కూడా ప్రేమే విజయం సాధించి.. కుమార్తె గెలిచింది. ఈ సంఘటన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో వెలుగు చూసింది.తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు తల్లి కూతుర్లు సర్పంచ్ పదవి కోసం పోటీ పడ్డారు. గ్రామానికి చెందిన పల్లెపు సుమలత ప్రేమ వివాహం చేసుకొని అదే ఊరిలో నివాసం ఉంటోంది. తల్లి శివరాత్రి గంగవ్వ కూడా అదే గ్రామంలో ఉంటుంది. ప్రేమ వివాహం చేసుకోవడం వల్ల కూతురుతో మాటలు లేవు. వీరి గ్రామంలో సర్పంచ్ పదవికి బీసీ మహిళ రిజర్వేషన్ రాగా.. ఇద్దరు తల్లి కూతుర్లు బరిలో నిలిచారు. దాంతో, వీరిద్దరి మధ్య ప్రచార పోరు హోరాహోరీగా నడిచింది.తనని గెలిపించాలని తల్లి, కూతుర్లు ఎవరికి వారే ప్రచారం నిర్వహించారు. చివరికి తల్లిపై కూతురు నెగ్గింది. 91 ఓట్ల మెజారిటీతో సుమలత తన తల్లిని ఓడించింది. తల్లి శివరాత్రి గంగవ్వ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి కాగా.. సుమలత కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి. తల్లి కూతురు మధ్య పోటీలో కూతురు విజయం సాధించడం ఆసక్తికరంగా మారింది. ఈ విజయంపై సుమలత మాట్లాడుతూ.. గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పుకొచ్చింది. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తానని తెలిపింది.

ఇదిలా ఉంటే.. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో హస్తం పార్టీ హవా చాటింది. మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో.. ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచ్ స్థానాల్లో విజయం సాధించారు. ఒక్క సిద్దిపేట జిల్లాలో తప్ప.. మిగిలిన అన్ని ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో విజయం సాధించింది. అధికార పార్టీకి పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష బీఆర్ఎస్ తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 1,146 స్థానాల్లో గెలుపొందింది. 455 చోట్ల స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు

## భార్యాభర్తల మధ్య గొడవలు

### మామను కత్తితో పొడిచి చంపిన అల్లుడు

**పటాన్‌చెరు, ప్రభాత సూర్య :** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మామను అల్లుడు కత్తితో పొడిచి చంపండం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి బీరంగూడ కమాన్ సమీపంలో నివాసముండే చంద్రయ్య (58)ను అల్లుడు రామకృష్ణ కత్తితో పొడిచి హతమార్చాడు. రామకృష్ణకు భార్యకు మధ్య మనస్పర్థలు రావడంతో గత మూడు నెలలుగా భార్య తల్లి గారి ఇంటి వద్ద ఉంటున్నది. గురువారం సాయంత్రం చంద్రయ్య ఇంటికి రామకృష్ణ వచ్చి భార్యతో గొడవ పడుతుండగా చంద్రయ్య వారిని వారించాడు. ఆగ్రహానికి గురైన రామకృష్ణ అంతు చూస్తానని ఇంటికి వెళ్లి కత్తి తీసుకొని వచ్చి చంద్రయ్యను పొడిచి హత్య చేశాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## గోవిందరావు పేట సర్పంచ్‌గా శ్రీలత ఎన్నిక

### ఫలించని మంత్రి సీతక్క ప్రచారం

ములుగు,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): ములుగు జిల్లా మేజర్ గ్రామపంచాయితీ గోవిందరావు పేట సర్పంచ్‌గా బిఆర్ఎస్ బలపర్చిన శ్రీలత ఎన్నికయ్యారు. గురువారం ఓట్ల లెక్కింపులో ఆమె విజేతగా నిలిచారు. సీతక్క ఐదు సార్లు ప్రచారం నిర్వహించినా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థికి అపజయమే ఎదురైంది. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాకులమర్రి శ్రీలత భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఏటూరు నాగారం సర్పంచ్‌గా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు సతీమణి శ్రీలత పోటీచేశారు. ఆమె 3230 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మొత్తం 8,333 ఓట్లు పోలవ్వగా బీఆర్ఎస్‌కు 5,520, కాంగ్రెస్ అభ్యర్థికి 2,330, బీజేపీ అభ్యర్థికి 64 ఓట్లు వచ్చాయి. తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటింది. ములుగు జిల్లాలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అయిన ఏటూరు నాగారం సర్పంచ్ స్థానాన్ని మంత్రి సీతక్క సవాల్‌గా స్వీకరించినప్పటికీ ఓటమి తప్పలేదు.

# కాంగ్రెస్ నేతల ఇలాఖాల్లో బిఆర్ఎస్ గెలుపు


## పలుచోట్ల స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులు

**హైదరాబాద్, ప్రభాత సూర్య** వేలం పాటల ఏకగ్రీవాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపించినా.. ప్రజాక్షేత్రంలో మాత్రం గులాబీ పార్టీ పలుస్థానాల్లో సత్తా చూపింది. హోరాహోరీగా సాగిన తొలి విడత గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధికార కాంగ్రెస్ పార్టీకి ముచ్చెమటలు పట్టించారు. గులాబీ సైన్యం పోటీచేసిన ప్రతి పంచాయతీలో పోటీ నువ్వా-నేనా అన్నట్టు సాగింది. సంఖ్యాపరంగా కాంగ్రెస్ పార్టీకి పంచాయితీల సంఖ్య కొద్దిగా మెరుగ్గా ఉన్నట్టు కనిపించినా.. ఆ పార్టీకి గ్రామాల్లో 56శాతం వ్యతిరేక ఓట్లు పడ్డట్టు ఎన్నికల ఫలితాలను బట్టి తెలుస్తున్నది. సూర్యాపేట జిల్లా లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించారు. మేజర్ గ్రామ పంచాయతీకి బీఆర్ఎస్ బలపరిచిన 95 ఏండ్ల రామచంద్రారెడ్డి తిరుగులేని ఆధిక్యం కనబరిచారు. భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సొంత గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నేత మడకం జోగయ్య 84 ఓట్ల తేడాతో గెలిచారు. మంత్రి సీతక్క సొంత జిల్లా ములుగు మేజర్ గ్రామ పంచాయతీ ఏటూరునాగారంలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాకులమర్రి శ్రీలత 3,230 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 60 శాతంకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల స్వగ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. జడ్చర్ల, భద్రాచలం, షాద్‌నగర్, మహబూబాబాద్, ఇంకా అనేక నియోజవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ సొంత గ్రామాల్లో సర్పంచ్‌లను గెలిపించుకోలే కపోయారు.తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4,236 గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 396 పంచాయతీలు ఏకగ్రీవమ య్యాయి. 3,834 గ్రామ పంచాయతీలకు గురువారం ఎన్నికలు నిర్వహించారు. కాంగ్రెస్ ఏకగ్రీవం చేసుకున్న మేజర్ పంచాయతీలను వేలం పాటల ద్వారానే కొనుగోలు చేసినట్టు తెలుస్తున్నది. గులాబీ పార్టీ 1,345 చోట్ల విజయం సాధించినట్టు వార్తలు అందాయి. బీఆర్ఎస్ అభ్యర్థులు కేవలం 10ఓట్ల లోపు తేడాతో 50కి పైగా గ్రామాల్లో ఓటమి చవిచూసినట్టు తెలిసింది. 20 ఓట్ల తేడాతో ఓడిన గ్రామాలు 150కిపైగానే ఉన్నట్టు తెలుస్తున్నది. వచ్చే సాధారణ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని కలలు కంటున్న బీజేపీ కేవలం 186 గ్రామ పంచాయతీలకే పరిమితమైంది.

## గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ అత్యాచారం

### ఫిర్యాదుతో పోలీసులు అరెస్ట్

హైదరాబాద్,డిసెంబర్12(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉందంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉంటోంది. అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ప్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది.




# పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ  తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.




# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని  ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.

## జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు

ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో  సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు.



# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

### దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్  , హరీశ్ శంకర్  కాంబోలో వస్తున్న చిత్రం  'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు.   అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు.



# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముందు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది.   రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.